చిన్నకథ

"కలలు కరగిన రోజు"

రచన "ప్రభు"

"మరో రైలు తొంభై నిముషాలు లేటు సార్!"

తృళ్ళిపడ్డాను.. ఆ వేడికో, లోదికో, రైలు కోసం ఎదురుచూస్తూ కూర్చొంటానే భావం ఒంటిలో వెడిసి ఒళ్ళంతా ఎక్కువ వెచ్చంగా ఉంది.

"సంగతి ఏమిటంటే?"

పిపాయి సంజోహిస్తోన్నట్టు...." సంగమార్‌కీ కానమార్‌కీ నుధ్య ఏదో (టాక్ పెడ్రైందిసార్" అన్నాడు. వేడికి కరిగిపోయి ఎంటుంది.

విని, మరొకసారి వెయిటింగు రూమ్ చుట్టూ చూశాను—ఎన్ని సంవత్సరాల క్రితమో కట్టినది. ఎల్లగా, చీదరగా ఉంది. ఇంత ప్రాముఖ్యం ఉన్న ఈ ఊరికి నుంచి స్టేషన్ ఎందుకని లేదో!

ఏమీ చెయ్యలేని విధికి రలు ఎంచి పుస్తకాల స్టాల్‌కి నడిచాను. కాలికట్ స్టేషన్‌లో రెండు స్టాల్సు ఉన్నాయి—ఒకటి కేవలం మళయాళం పుస్తకాలకి—రెండోది ఇంగ్లీషు మొదలైన వాటికి. ఆ స్టాల్స్ చూసినప్పుడల్లా, అన్ని ప్రపంచ భాషలతో, అన్ని పుస్తకాలలో తెలుగు స్టాల్ ఎక్కడైనా ఉంటా అనే ఆలోచన రాకమానదు—నాకు.

ఇంగ్లీషు పుస్తకాల స్టాల్‌కి నడిచాను. రంగు రంగుల పుస్తకాల కవర్లు కళ్ళు జిగేల్ మనిపిస్తున్నాయ్—ఎండ మూలాన్న మరింతగా.

మంగళూర్ వెళ్ళే రైలు ఏదో వచ్చి ఆగింది. ఒక్కసారి జనం ఎగబడ్డారు. నిజానికి, పాసెంజర్ రైళ్ళలో ఇక్కడినించి మంగళూర్‌కి మనుషుల రద్దీ ఏమీ ఉండదు. రైలు సుమారు అరగంట ఎడి ఉంటుంది స్టేషన్‌లో. అనతల క్రొత్తగా కడుతోన్న సెక్షన్‌లో ఎందలో నిలబడింది రైలు కాని, జనం ఎగబడ్డారు....ఉన్నది కొద్దిమందే ఐనా, అది ఎక్కడ ఐనా అంటే.

ఒక విధంగా ఆలోచిస్తే తోసుకుపోవడం ఒక జన సామాన్య రోగం... మద్రాసు సిటీబస్‌లో ఖాళీ లేకున్నా, లోపల ఇద్దరికన్న లేకున్నా, ఎక్కే వాళ్ళు ఒక్కలాగే ఆదుర్దాగా, ఆసహ్యంగా, తోసుకుని ఎక్కుతారు. అది అలవాటు....

సాగుతోన్న ఆలోచనల్లోంచి తేరుకుని, ఒక పుస్తకం ఎంచుకుని వెనక్కి తిరిగాను....ప్రక్కన లేడీస్ వెయిటింగు రూమ్‌లోనించి పావురాలు ఎగురుతోన్నట్లు చల్లటి నవ్వూ, దాని వెనుకనే "మరిచిపోకేం!" అన్న మాటలూ వినిపించాయి.

రేడియోలో తప్ప తెలుగు విని ఎన్ని నెలలో ఐంది. సహజంగానే ఆ యువతి మాటలు ఎంతో తియ్యగా వినిపించాయి....కాని వెనువెంటనే ఏదో స్ఫురించింది. ఆ నవ్వు ఎక్కడో విన్నాను. ఆ గొంతుక ఎక్కడో ఎప్పుడో పరిచితం.....

అలాగే నిలబడ్డాను. లోపల ఇద్దరు ముగ్గురు మళయాళంలో మాట్లాడుతున్నారు..... అందులో నాకు తెలిసిన కంఠధ్వని స్పష్టంగా విని పిస్తోంది. మధ్య మధ్య ఒకటో రెండూ తెలుగు మాటలు...

ముందుకి అడుగునేసి వెయిటింగు రూమ్‌లోకి చూశాను. రంగులద్దాలలోనించి ఆలోచిస్తే లోపల ఏమీ కనిపించలేదు....నిలిచి అద్దాలు తీసి చూస్తే బాగుండదు.

ఎవరో తెలుగువాళ్ళ అమ్మాయిలు—మిగిలిన అంతా పనిలేని నా తలలో ఆలోచనలు అని నిర్ధారించుకుని నడిచాను. లోపల చీకటి.. ఎదిచేందుకు సౌఖ్యంగా లేదు.

అలాగే జాకెట్టును బయటికి చూస్తూ, నా చుట్టూ ముగ్గురు అలాగే నిద్రపోతున్నారు. ఒకడు లేచి రైలుని చూసి వాడావుడి చెయ్యడంతో అందరూ లేచి కళ్ళు తుడుచుకుని బయటికి వెళ్ళి ఇంకా సాధ్యంట ఆగిపోయే రైలు కోసం పరిగెట్టారు. వాళ్ళని చూసి ఎక్కడో మూలన కుర్చీకి కట్టిన కుక్కపిల్ల గుర్—గుమన్నది నిదురకి ఆదేనేమో మిగిలాము. అక్సీషియన్ లాగ ఉంది. ఎవరిదో! నవ్వుకుని, మరో కుర్చీలో కాళ్ళుజాపుకుని ప్లాట్‌ఫారమ్ వంక చూడసాగాను.

లేడీస్ కంపార్టుమెంట్ దగ్గరగా, నీడలో ముగ్గురు ఎమ్మాయిలు వచ్చి నిలబడ్డారు. ఒకామె ఇటు తిరిగి మాటాడుతోంది. మిగిలిన ఇద్దరూ ప్రక్కకి తిరిగి ఉన్నారు. క్రమంగా తగ్గుతోన్న దప్పళిలోనించి వాళ్ళ నవ్వులు విన వస్తున్నాయ్.

లోపే చూస్తూ ఆలోచిస్తున్నాను. ఆ తెల్లటి చీరా, నీలి బొజూ మొకున్న అమ్మాయి ఒకసారి రా చైలు పూర్తిగా తిరగడంలో ఏదో మళ్ళా జ్ఞాపకం ఎచ్చింది. రెండేళ్ళ క్రిందట ఢిల్లీలో నా జీవితంలోకి ఎచ్చిన విజయ. ఆమెని మరిచి పోయానని కాదు. కాని, ఆమె జ్ఞాపకాలని సాధ్యమైనంత తగ్గించుకునే ప్రయత్నంలో అను దినమూ ఆమెని స్మరించలేదు.

నిండుగా వచ్చిన ఆలోచనల్లోంచి జాగ్రత్తగా చూశాను....ఆమె విజయా?

"తెల్ల చీరలూ రంగు బ్లౌజులూ నా కనువ్యాం అందుకో నీలి—చీ!"

కొరడాతో కొట్టినట్లు జ్ఞాపకం ఎచ్చింది ఒక సాయంత్రం ఏదో కథ చదివి విజయ అన్న మాటలు. వ్యక్తిగతంగా ఆ కాంబినేషన్ అంటే నాకు చాలా ఇష్టం అని విజయకి తెలుసు. కాని, ఇట్లా అనేందుకు ఋణ మాత్రం సంకోచించలేదామె.

ఈ అమ్మాయి విజయ ఎట్లా అవుతుందని! ఆకృతిలో పోలిక ఉన్నా, కొంచెం లావుగా ఉంది ఈమె. అదీ కాక విజయ ఓ రోజు నాకు చెప్పిన విషయం...

అవును—ఢిల్లీనించి తిరిగి వస్తూన్నప్పుడు. ఎందుకనో, జి. టి. బయలుదేరే పది నిముషాల ముందు విజయ స్టేషన్‌కి వచ్చింది. రైలుకి వెళ్ళి మనుషుల్ని దిగబెట్టడం తన కనవ్యమని ఆ ఉదయం ఆమె అడగకుండానేచెప్పినా, తిన్నగా నా కంపార్ట్‌మెంట్ దగ్గరికి వచ్చింది.

"ఏమిటి విజయా ఇంత ఆశ్చర్యం?" అన్నాను.

"రీఎల్‌లో పిక్నిక్‌కని వచ్చానులే—ఎలాగా కనాట్ ప్లేస్‌కి వచ్చానని నీ రైలు చూసిపోదామని వచ్చాను" అన్నది విజయ.

ఇద్దరమూ మాట్లాడలా.

"లోవర్ బెర్త్ నీదేనా?" అంది. మీటగా పరచిన బెడ్‌షీట్ నీ లి బెడ్‌షీట్ చూస్తూ.

"అవును"

"మద్రాసు వెళ్ళాలని బలే ఆనందంగా ఉన్నావు కదూ?"

ఆమె అన్నది నిజమే. ఎముకలు కొరుక్కునితనే చలి, ఆసుదినమూ ఆఫీసులో పని, మద్రాసులో స్నేహితులు—అన్నీ ఆ ప్రయాణాన్ని చాలా సంతోషదాయకంగా చేశాయి.

"నువ్వూ వచ్చి చాలకాలం ఐంది—దక్షిణ దేశం రావాలని లేదా విజయా?" అన్నాను.

"ఛీ!... నేతోకి నేను రాను—ఇక్కడే ఉండిపోతాను....." అంది విజయ.

"పెళ్ళి చేసుకునే అదృష్టవంతుడు దక్షిణం నించి వస్తేనో!" అన్నాను.

"రా! జ్ఞాపకం ఉంచుకో—దక్షిణదేశం నించి వచ్చిన వాడిని నేను పెళ్ళి చేసుకోను...."

ఆ మాటలు నాకు బాగా జ్ఞాపకం ఉన్నాయి—అన్నీ తలచుకుని, ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకుని, ఈమె విజయలాటి అమ్మాయే కాని, విజయ కాదని తెలుసుకున్నాను. ఆమె తెలుగు అమ్మాయి ఐనా, మరేమీ లేదు....

ఫేస్ క్రిందకి కుర్చీలు లాగి, కళ్ళు మూసుకున్నాను. నిద్ర పట్టేఉంటుంది...

* * * *

తెలివి వచ్చేసరికి కొద్ది నిముషాలు గడిచి ఉంటాయి. రైలు స్టేషన్ వదిలి వెళ్ళడాన్న రద్దీ లేదు. ఆ గోల తరువాత ఏదో ప్రశాంతత....

బద్ధకంగా కళ్ళు మూసుకుని అలాగే ఆలోచించ సాగాను. ఉదయం మద్రాస్ చేరుకోగానే ఏం చెయ్యాలో, రాత్రి ఏ సినిమాకి వెళ్ళాలో...

"క్షమించండి! ...నమస్తే!"

జారుతోన్న ఆలోచనలకి నాకు తెలియకుండానే హడావిడి పడి మగతనించి సంపూర్ణమైన వివేకానికి ఒక స్ప్లిట్ సెకండ్‌లో వచ్చాను. ఆ కంఠస్వరం ఇందాకా నేను విన్నదే!....ప్రక్కన కుర్చీలో కూర్చుని నా పుస్తకం తిరగేస్తూ నాదైపు చూడ్డం మానకుండనే, "గాఢంగా నిద్రపోయావా?" అన్నది విజయ—కళ్ళు తెరచేసరికి.

"అవును—"అన్నాను. ఆమె అంత చేడిలోనూ రిఫ్రిజిరేటర్‌లోనించి తీసినట్లుంది. సన్ చేడి గాలిలోని అదేం చుట్టూ ఉడిలాం పరిమళాలు పోయిగా వస్తున్నాయి.

లేచి, బాత్ రూమ్‌లోకి వెళ్ళి ముఖం కడుక్కున్నాను. పశ్చిమ తీరంలో చిరాకే అది. ఒళ్ళంతా జిడ్డుగా అయిపోతుంది గాలికి...

తిరిగి కొద్ది నిముషాలలో వచ్చేసరికి విజయ కుక్కని లేపుకుని వచ్చి అట్లానే కూర్చుంది.

"నువ్వు బాగా ఉందా, శ్రీమాన్?"

బాగా తెలివి వచ్చింది..... "అవును విజయా! రెండు సంవత్సరాలై పోయింది క్రిందటిసారి నిన్ను చూసి!—మరి, ఈ వూ రెట్లా వచ్చావ్?" అన్నాను.

నవ్వుతూ కుర్చీలో జేరబడి, "ప్రేమ" అంది విజయ.

"నంబర్ మీదనా?"

"అప్పుడూ ఓటే—చెప్తే నమ్ముతావా?—ఈ వూరు మా అత్తవారి వూరు....."

"ఓహో!" అన్నాను పొడిగా.

"నువ్వు వెళ్ళిన మరో నెలకి పెళ్ళి చేసుకున్నాను—అంతా సడెన్‌గా జరిగిపోయింది. ఆఫీసుకి వెకేషన్‌లో టి ప్లాంటేషన్స్ ఉన్నాయి.."

ఇదు నిముషాలపాటు అలాగే వెళ్ళాం, మరిచి "నీ మాట ఏమిటి?" అంది.

"ఇదిగో! మద్రాసు మెయిల్ 90 నిముషాల లేటు ఐ—ఘనమైనమనస్థితి చేసుకుని కంగారు పడ్డ దిగిపోయి తపో భంగం చేశావ్!" అన్నాను. ఇద్దరమూ నవ్వుకున్నాం.

"ప్రస్తుతం ఎక్కడ నువ్వు?"

"కేరళలో ..."

"మద్రాసు ఎందుకో?"

"కంపెనీపని ఉంది....."

ఇప్పుడు నిముషాలు తరతరగా సాగిపోతున్నాయ్. ఆమె నీరా, ఒళ్ళూ, పరిమళాలూ అనేక ప్రశ్నలు తెస్తున్నాయ్ మనసులోకి.

'ఎంతమందట ఇప్పుడు నీ అమ్మాయిలు?" అంది తిరిగి విజయ

"ఒక్కటే!" అన్నాను—"నీకు?"

నోరు జారింది—ఒక్కసారి తప్పు చేశానని గ్రహించాను. "పెళ్ళి చేసుకున్న లబ్బాయి—అంతే!" అంది.

ఒక్క క్షణం వూరుకుని, "ఈ చీదరలో ఏమిటని! ఇంటికి పోదాం పద" అన్నది విజయ.

"ఇంకో గంటలో మెయిల్ వస్తుంది—"

అన్నాను.

"నే నిక్కడ ఉండి, నిన్ను వెతుక్కుని పట్టుకుంటే, ఈ మెయిల్‌లో వెళ్ళామనే నా నీ ఆలోచన?"

సనాలు మళ్ళే, సగం రాజసంతో, సగం అనురాగంతో అన్నది విజయ. ఆమె నాకు ప్రియమైన వినయాలిది—నన్ను బంధించి తీసుకుని వెళ్ళేశక్తి ఉంది ఆమెలో...

"ఎల్లండి కాన్ఫరెన్స్ ఉంది విజయా—రిటర్న్‌లో వస్తాను" అన్నాను.

"ఎల్లండి వూటీ వెళ్తున్నాం. వచ్చే నెలలో బహుశా సిలన్ వెడతాం—ఇవాళ రాక తప్పదు రావ్! పద."

"రేపు బెర్త్ దొరకదు విజయా—అదీకాక."

నా ఆత్మ గౌరవం ఒక్కసారి తల ఎత్తింది ఆమెకి నాకూ మధ్య పరస్పర రైమనస్యం కన్న ఇతర మేమీ లేదు. ఆమె పిలిచిందని బాధపడే అక్కడ ఆగడం...

"చెప్పు"

"మళ్ళీ మన పాత బాధలూ, దెబ్బలాటలూ పైకి తీసుకోవడం ఎందుకని?—ఆ రోజు ఎలాగో విడిపోయాం. ఇవేళ నవ్వుకుంటూ విడిపోదాం" అన్నాను.

లేచి నిలుచబడ్డది విజయ—వెనుకనించి వచ్చి కుక్క తలుపువైపు దారిచిపింది.

"నిన్ను బాధ పెట్టను రావ్—కాని, ఇవాళ కారణం ఉండే, రైలుకంగా కలసిన నిన్ను రమ్మన్నాను. రావాలని ఉంటే, రా. ఎంతో సంతోషిస్తాను."

ఆ కంఠంలో క్రొత్తగా ఏదో జీర వచ్చింది—నా భావనలని మూలలో సృష్టించిన జీర....నా ద్వేషమూ, ఆత్మగౌరవమూ అన్నీ ఆ స్పందనలో విడిపోయాయ్.

నీపాయికి సామాను ఇచ్చి, సూట్‌కేస్ మాత్రం తీసి కొని బయటికి నడిచాను. కారులో కూర్చొని నేనక్కడ లేనట్లుగానే నిశ్శబ్దంగా వుండిపోయింది విజయ. ఒక మూలకి ఒదిగి, కళ్ళు మగం మూసుకొని ఏదో ఆలోచిస్తున్న విజయ వృత్తిణకన్న యూనిఫారంలో బడికి వెడుతున్న అమ్మాయిని ఎక్కువగా పోలివుంది: ముందరి సీటులో కూర్చున్న కుక్క ఉండీ ఉండీ వెనక్కి చూస్తూన్నది.—నా పరిస్థితిని గమనిస్తోన్నట్లు.

ఇరుకు రోడ్డూ, మనుష్యులు చొరరాని సందులూ, దాటి కారు పోయి పోయి చిన్న బంగళాలో ఆగింది.

దిగి, ఆమె వెనకాలే లోపలికి నడిచాను. ఆమె భర్త పేరుకూడా తెలియ అడిగి చూస్తా నన్నే ఉద్దేశం ప్రకారం నన్నేమీ అడగలేదు—ఆమె ఒక్కతే కాపోయినట్లయితే ఏమోలేదే అవకాశం ఏదో. నా వెనుకనే ఇస్తోంది. కాని, ఆతని ప్రస్తావనే అప్పటిదాకా విజయ తేలా.

ఆ చిన్న బంగళా రెండస్థులు—క్రిందని డ్రాయింగ్ రూమూ, వెనుక ఇతర గదులూ ఉన్నాయి. సర్వెంట్స్‌కి మళయాళంలో ఏదోచెప్పి డ్రాయింగ్ రూమ్‌లో నన్ను కూర్చోబెట్టి విజయ లోపలికి వెళ్ళింది.

చుట్టూ కలియ జూశాను—రోజ్ వుడ్‌తో చేసిన ఫర్నిచరూ, గోడలని నాలుగైదు పటాలూ, చిన్న షెల్ఫులో కొన్ని పుస్తకాలు.

తీశాను.

లవ్వీ మళయాళం పుస్తకాలు. పెట్టేసి, తిరిగి వచ్చి కూర్చునేలోగా విజయ వచ్చింది.

"మళయాళం నేర్చుకున్నావా?" అన్నది గుమ్మంలోనే నిలబడి.

"లేదులే—నువ్వంతా మళయాళ మేలా ఉంటే ఆశ్చర్య పడుతున్నాను."

తలిరగా, హాయిగా నవ్వింది" ఇంగ్లీషు తప్ప ఏం చదవకూడదా?" అంది.

"కాదులే—అప్పుడు...."

"నీ గదిలోకి వెళ్ళి కాస్త స్నానం అదీ చేస్తే బట్టలిడతావ్—చాలా వేడిగా ఉన్నావ్"

సగంలోనే లేచి మీదకి తీసుకుని వెళ్ళింది. విజయ. "నా" గది చూడగానే లేచి గెస్ట్ రూమో లేక జెస్ట్ రూమో తెరిచుకు కొంచెం గాభరా పడ్డాను.

"నాకు ఇవాళ తప్పదు తెలుగులూరు వెళ్ళి పోయాడు—రేపెప్ చూద్దాం. అందుకని ఎలాగ గదిలో పెడుతున్నా నన్నూ"

సోఫాలో కూలబడ్డాను. ఆమె ఫేస్ పెట్టిలాగు కూర్చుని, "చెప్పు—ఇవేళ మనంకలుసుకోవడం చాలా విచిత్రంగా లేదూ?" అంది.

"చాలాను" అన్నాను.

"ఇంకా వేడి తగ్గలా!—నేను క్రిందికి వెడతాను, అది బాల్‌రూమ్. వెళ్ళి స్నానం చెయ్యి" అనినే నేనూ చెప్పేలోగానే విజయ క్రిందికి వెళ్ళింది.

సూట్ కేసులోంచి నా వస్త్రాలన్నీ తీసుకుని వెళ్ళి స్నానంచేసి వచ్చాను. ఇంత నిప్పుల వర్షం తరవాత షవర్ ఎంతో హాయిగా ఉంది. ఒక్కసారి లోకం, విజయా, రైల్వేవాళ్ళూ—అందరినీమాదా అభిమానం పుట్టుకుని వచ్చింది.

బట్టలు మార్చుకుని విజయ జాడలేక నా పుస్తకం తీసుకుని కూర్చున్నాను. మరో పది నిముషాలకి ఆమె వచ్చింది—వెనకాలే ట్రేలో టీ టిన్నట్లూ వచ్చాయి.

ఇద్దరమూ టీ త్రాగాం. టైము నాలుగున్నర.

"ఇప్పుడు చెప్పు....నన్ను చూసే ఎందుకు వెళ్ళిపోయావ్ స్టేషనులో?....అల్లరికిని కుక్కని మనిషాళ్ళ వెయిటింగు రూమ్‌లో కట్టేసిన కానీ, లేకపోతే తిన్నగా వెళ్ళిపోయేదాన్ని—నీ కళ్ళు అడ్డాలా నిన్నూ గుర్తించలేకపోయేదాన్ని—"

"నువ్వని అనుకోలా—కొంచెం మారాలు..."

"ఆ వెళ్ళాను కాదూ?"

"అసహ్యంగా కాదుకో—కాని..."

ఇందాకటి బట్టలు మార్చి పలచటి తెల్లటి ఫాన్ చీర, ఇంకా తెల్లటి బ్లౌజు వేసుకుందని అప్పుడు గమనించాను....ఆమె బాధగా నిట్టూర్పు విడిచింది.

"ఢిల్లీలో అస్తమానం దెబ్బలాడుకునే వాళ్ళం జ్ఞాపకం ఉందా?"

లేకనేం!....కాని హేళనగా అనలేకపోయాను.

"ఆ రోజులు మళ్ళీ రావు!.....తెల్లచీర అంటే ఒళ్ళు మండేది—నీలి రంగు చూస్తే ఏడేది కాదు. ఢిల్లీ వదిలి బయటికి వెడితే ముక్తిమీద ఉన్నట్లుండేది. అదే నా స్వర్గం. జ్ఞాపకం ఉందా?"

ఆమె ఆలోచిస్తూ, వింతగా చూస్తూ, ఏవో గడచిపోయిన మధుర స్మృతులని జ్ఞప్తికి తెచ్చుకుంటూ వాటి ఎరిమళాలని నా మీద వెదజల్లుతోన్నది. ఆ మాధుర్యం ఆమెకే కాని, నా దృష్టి నించి అనాటి ఆనెలో ఏ మాత్రం మాధుర్యం లేదు....కాని, నాకు తెలియకుండానే ఆమె నన్ను లొంగదీసుకున్నది నిజంగా ఆ దినాల్లో నాకూ మాధుర్యం ఉన్నట్లే అనిపించింది ఆ క్షణంలో.

"ఈ కాలికట్ అసహ్యాలో, తెలుగు మాట్లాడే అదృష్టమూ ఈనాటితో పోయింది. ఆ రైలులో ఉన్న స్నేహితురాల్ని దిగబెట్టాను. అప్పుడేమో అనిపించేది. కాని....."

వింటున్నాను. కాని, జాలి పడేటంత సాదు భూతి నాలో కలగలేదు. కానీ, ఇంత మార్పు ఈమెలో రావడానికి కారణం ఏమిటని మాత్రం ఆలోచించసాగాను....ఆమె గొంతుక తియ్యగా ఉన్నా, మాటలు మాత్రం ఉండవు. ఆ సంగతి నాకు బాగా జ్ఞాపకం ఉంది. ఈనాడు ఆ రాజసం అంతా ఏమయిందో! మద్రాసులోనించి, ఆమెతో మాట్లాడ్డం ఈ జ్ఞాపకాలలోని బాధ నా కెందు కనిపించలేదో!

"—అప్పుడు నా లోకం అంతా నేనే—నా ఆనందమే....కాని, ఇప్పుడు.."

తన తెల్లటి చీరవైపూ, చేతుల వైపు చూసుకుని మరొకసారి నిట్టూర్చింది విజయ. ప్రభూ! సీతాపతికి దివుకి నిట్టూర్చెందుకు! అనుకున్నాను మనసులో. నిర్గ్రహించుకుని "అవును విజయా—అన్నట్టుగా నూరావ్, ఎలుకుని అస్సీ పోగులుకున్నాగో, అతని కోసం చాలా దూరం వచ్చావు" అన్నాను.

"నీకు ఎప్పుడూ బోధ పడదు రావ్.."

నిముషానికి ఎన్ని సార్లు తిరుగుతోందో తెల్ల చూస్తోన్నట్లు ఫేన్‌మీద దృష్టి లగ్నంచేసి కూర్చుంది విజయ.

ఆ నిశ్శబ్దంలో నా ఆలోచనల్ని స్పష్టం చేసుకున్నాను నేను—విజయ ఏదో చెప్పాలని అనుకుంటోంది. అందుకే నన్ను బలవంతంచేసి రమ్మన్నది. బహుశా ఆమె సాంఘిక జీవితం గురించిం—బహుశా లోకం గురించి. బహుశా..

ఇంటలో క్రిందినించి కబురు వచ్చింది ఎవరో ఎన్నారని.

"మేనేజర్ నంబియార్—ఆయనకి చాలా పని ఉంటుంది. బలేగా చూశ్శాడతాడు. రా—ఇంట్రడ్యూస్ చేస్తాను" అన్నది నిజయ. పూర్తిగా ఆ నిర్నిద్రతనించి బయటపడి.

"థాంక్స్—కాని, క్షమించు. నీ సద్భావంతరం రేపటికి ఇప్పుడే ఓటయాను. ఎప్పుడు పిల్చి చూస్తాడు" అన్నాను.

"ఒక్క రవ్వ మారలేదు నువ్వు" అని నవ్వుతూ అని, "కొంచెం ఆలస్యం ఐతే?" అంది.

"నిద్రపోతాను"

"మంచిది"

సగం హేళనగా అని క్రిందికి వెళ్ళిపోయింది విజయ.

జరుగుతోన్నదంతా కలలాగ ఉంది నాకు. పూర్వం విజయని అర్థం చేసుకున్నానని అనుకొనే వాడిని—ఆమె పదునైన సౌందర్యమూ, పదునైన నాలికా రెండిటినింటీ జాగ్రత్తగా ఉండే వాడిని—తప్పించుకుని. సాయంత్రం తప్పక ఆమె నా రూముకి వచ్చేది. తప్పక నాతో వాదించేది. తప్పక నన్ను బాధించే మాట లనేది.

ఏమైనా, ఆమె విషయంలో నాకు సందేహం అంటూ ఉండేది కాదు. కాని, ఇప్పుడు....ఆమె నన్ను స్లీప్ చెయ్యడానికి ప్రయత్నిస్తోంది!....క్రిందికి రానని అన్నప్పుడు తప్పక ఏదో అంటుందనీ, ఆ పదునుకి తట్టుకోవాలనీ అనుకున్న నేను అలా జరగనందుకు ఆశాభంగం పొందాను.

ఆమెని గురించి ఆలోచించకూడదు.....హాత్తున తిరిగి కలుసుకున్నాం. రేపు విడిపోతాం. బహుశా ఎన్ని సంవత్సరాల దాకానో తిరిగి కలుసుకోం. నా ప్రపంచం నాకు ఉంది. ఆమెది ఆమెకి ఉంది ఈ రైవిధ్యంలో ఏకత్వం వెతుక్కునే అవసరం ఏమీ లేదు—ఆమెని నేను ప్రేమించలేదు; ఆమె నన్నూ ప్రేమించలేదు.

నా పుస్తకం తీసుకున్నాను.

ఆరున్నరదాకా చదివాను. క్రిందినించి ఉత్సాహంగా మాట్లాడుతోన్న రెండు గొంతుకలు ఉండీ ఉండీ వినిపిస్తున్నాయ్.

నిన్న రాత్రి కాని నిద్ర ఈ సాయంత్రం వస్తోంది. క్రమంగా చల్లబడి, సముద్రపు గాలి వస్తోన్నది. కుర్చీలో జేరబడి, అలాగే నిద్రపోయాను.

* * * *

రాత్రి భోజనంచేసి, వెన్నలలో కుర్చీలు వేసుకున్నాం. కొంతోసేపు నంబియార్ గురించి చెప్పింది విజయ. అతనంటే తన కెంత అసహ్యమో—"గంటల తరబడి అదే పనిగా మాట్లాడుతాడు...తల నొప్పి అన్నా వదలదు" అన్నది.

బాలా బుద్ధిమంతురాలిలా నా విషయాలన్నీ అడిగింది. మళ్ళా ఢిల్లీ వెళ్ళానా? పటేల్ నగర్‌లోనే ఉన్నానా? ముగల్ గార్డెన్స్‌కి పోలేదూ? ఇక్కడ ఎన్నాళ్ళు ఉద్యోగం? కారు కొన్నానా? మరి టూర్ ఎట్లా?

అన్నీ చెప్పి—"నీ మాట చెప్పు" అన్నాను.

"ఒకటే మాట రావు....ఆనాటి జీవితానికి నా చేలులో నేనే అంతం చూపాను...అమ్మ వద్దని చెప్పినా, అన్నయ్య తల కొట్టుకున్నా వాసుని తప్ప పెళ్ళి చేసుకో నన్నాను. అత నప్పుడు అమెరికానించి వచ్చి ఢిల్లీలో ఉంటూ హాత్తుగా కలిశాడు...."

"ఎలా?" అన్నాను.

"గేలార్డ్‌లో—తెలుసుగా! అక్కడ స్టేటు దొరకవ్. వాళ్ళ బీజ్ సేండ్విచ్‌లు తిని ఎక్స్‌టేసో కాఫీ తాగుపడితే నాకు రోజు గడవదు. అలవికీ అలాటి బాధే ఉండేది..."

"బాగా ఉంది" అన్నాను.

"అప్పు డట్లాగే అనిపించింది..."

ఆ గొంతులో తిరిగి జీర వచ్చింది.

"చెప్పు విజయా!.."

"నువ్వేప్ చూశావు రావ్!—చెప్పే దేమీ లేదు. మనవాళ్ళందరితోనూ దెబ్బలాడాను. అమ్మ ఉత్తరం కూడా రాయదు. అన్నయ్య పరేసరి... రాయన అంతా విచిత్ర వ్యక్తి... నా కేది ఇష్టమో నరీగా అదే ఆయనకి సరిపడదు... తెల్ల బట్టలంటే ఇష్టం ఆయనకి—ఇంగ్లీషు సంగీతం అంటే ఒళ్ళు మంట నాకు—రాత్రి పడకొండు దాకా రోజూ ఆయనకి అదే పని.....రేపులన్నా, ఫ్రెండ్సన్నా ఆయనకి నేను జ్ఞాపకమే ఉండదు. ఇక్కడ ఆయన కాఫీ ముట్టుకోరు. నాకు టీ తాగితే ప్రాణం పోయినంత పని అవుతుంది...."

మధ్యాహ్నానించీ జరిగిందంతా జ్ఞాపకం వచ్చింది.

"నువ్వు కాదంటే, నిన్ను బలవంత పెడతాడా ఆయన?" అన్నాను.

"ఆయనని కాదనాలనిపించదు నాకు....కాని—ఆ అలవాట్లు చూస్తే నా మెడకి నేనే ఉరి పోసుకున్నా ననిపిస్తుంది. ఆయన కోసమని చెయ్యడమే కాదు— నేనే మారిపోయిన్నాను రావ్!—ఇవేళ నా తెల్ల చీర కట్టుకో కూడ దనుకున్నాను. టీ త్రాగడానికి దనుకున్నాను. కాని....ఉండలేకపోయాను.'

నిచిత్రమైన కంఠస్వరం వచ్చింది—బాధకీ, ఆకాంక్షకీ మధ్య ఎక్కడో. ఆ నెన్నెలలో, నిశ్చలాకాశంలో ఒకనాటి స్వప్నంలోని విజయి ఇలాగ మాట్లాడుతోంటే, ఏదో నిచిత్రమైన అనుభూతి నుగ్లే అనిపించింది నాకు. ఆమె పదుతోన్న నిచిత్రమైన ఆవేదన సున్నితంగా నాకు బోధిండ సాగింది. తన ఇష్టానికి వ్యతిరేకంగా మనసు మారిపోతోందని ఆమె బాధ..

డైరానికీ, ప్రలయానికీ లతి సన్నిహితంగా ఉన్న ఆ రాత్రి హాత్తుగా నిజయిని నా దృష్టి పథంలో ఎంతో సుధురమైన స్త్రీలుగా మార్చు సేసింది. ఆమె ఆవేదనని చల్లాలే శక్తి నాలో లేదని కృంగిపోయాను నేను. ఒక పథంగా ఇదంతా అనివార్యమేనేమ, దీనికి బాధపడడం కన్న ప్రయోజనం లేదని అనిపించింది.

సగం రాత్రి దాటేదాకా ఎటయ ఏదో చెప్తూనే ఉంది. అప్పుడు హాత్తుగా లేచి—"చాలా రాత్రి అయిపోయింది. రేపు ఆయన వచ్చి కళ్ళు ఎర్రగా ఉంటే చిరాకు పడతారు—వెడతాను" అని లేచి వెళ్ళింది.

నాకు నిద్రరాలా—చాలాసేపటివరకూ.

* * * *

మర్నాడు రెండు గంటలదాకా 'ఆయన' రాలేదు నేను స్టేషన్‌కి వచ్చాను రైలుకోసం. అదృష్టంకొద్దీ బెర్తు దొరికింది. రైలు బైలుదేరింది.

"నెళ్ళాను విజయా—తిరిగి ఎప్పుడో కలుసుకుందాం మళ్ళా" అన్నాను.

"నిజంగా?" అందామె—ఆశగా, బాధగా చూస్తూ. ఎన్నో జ్ఞాపకాలు వచ్చాయి ఆ క్షణంలో—ఎన్నో బాధలూ.

"నీతో అప్పుడూ అప్పుడూ మాట్లాడకపోవడం చాలా బాధ పడతాను. మాట ఇచ్చాను—తప్పకుండా వస్తానని" అన్నాది నిజయి.

ఆ క్షణంలో ఆమె నన్ను ప్రేమించానని, నా కోసం బాధపడుతూ ఎదురు చూస్తానని, ఎన్నో భాషలలో తన కళ్ళతో నిశ్శబ్దంగా చెప్పింది. ఒక్కసారి నాలో నమ్మాన్న మార్పు వెయ్యి రెట్లయి పోయింది. ఆమెని ఎంత పొరబాటుగా అర్థం చేసుకున్నాను! అనిపించింది.

గోల చేసుకుంటూ రైలు కదిలింది—చేతల వాసనలలోనించి, పొగలోనించి.

ఆమె రెండుగులు వెనక్కివేసింది. క్రమంగా నన్ను దూరం చేస్తూ రైలు సాగిపోతోన్నది.

ఆమె కళ్ళు తుడుచుకుంటూందా?...అవును. మనసు గిల గిల లాడింది.

విజయ!.....ఎంత తప్పుగా అర్థం చేసుకున్నాను! ఆ రాత్రి చాలావరకు ఆమె నా ఆలోచనలిండా నిండిపోయింది.

* * * *

ఆర్కోణం వచ్చి ఆగింది రైలు. లేచి, కాఫీ తాగి కిటికీలోంచి బయటికి చూస్తూ కూర్చున్నాను. తెల్లవారుతోంది క్రమంగా.

ఎక్కడో ఎవరో నవ్వారు—తియ్యగా, పావురాలు ఎగిరిపోతోన్నట్లు. అది ఎవరో తెలుసును నాకు.....

అందమైన రెండు కళ్ళు నిన్నటినించీ నన్ను వెంటాడుతున్నాయి—ఏదో చెప్తూ—చిలిపిగా, బరువుగా. అవి ఏమంటున్నాయో తెలుసు నాకు—అవి—

తేలు కుట్టినట్లయింది.

భగవాన్!.....ఎంత వెర్రినైపోయాను!.....నాడూ నేడూ విజయ ఒక్కటే—మారినది నేను. ఆ నెన్నెలలో నిట్టూర్పులూ, బాధా, నాకోసమని ప్రతీక్షణా—అన్నిటికీ ఒక్కటే ఉద్దేశం—నన్ను బాధించడం.....సూటి మాటలన్ని, ఇదే పేరైన మార్గం....

భగవాన్!.....విజయ!

మళ్ళీ ఆ నవ్వు వినిపించింది.

నా కలలన్నీ పూర్తిగా కరిగిపోయాయి—రైలు, కదిలి వెడుతోంది. ఒళ్ళు వాల్చి, కళ్ళు మూసుకున్నాను బాగా చూడగలగడానికి.

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 23—భారత ప్రమాణీకరణ సంస్థ వారు, మెట్రిక్ పద్ధతి కొలబద్దలకు, తేపులకు మరి రెండు ముసాయిదా ప్రమాణాలు తయారుచేసి ప్రజాభిప్రాయానికి విడుదల చేశారు.

దీనిమీది అభిప్రాయాలు, సూచనలు, నవంబర్ 20 లోగా సంస్థ పేరిట, 19, యూనిసర్మిటీ రోడ్, ఢిల్లీకి పంపుకోవచ్చు.

కర్ణాటక సంగీతము

(4 వ పేజీ తరువాయి)

పర్యటనదారు, సంవాదదారు, ఉత్తర ప్రత్యుత్తరదారు, పత్రిక ప్రవేశదారు, సిగతదారు ఇవన్నీ కన్నుల పండుగగానూ ప్రసన్నగానంగానూ ఉంటాయి. సంస్కృతంలో నారాయణ